# ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయ సంఘం

(గుర్తింపు పొందిన)

B7, F2, LIG, భగ్యనగర్ కాలని, కేర్ హాస్పటల్ ఎదురు, నాంపల్లి, హైదరాబాద్.

| అధ్యక్షులు : | ప్రధాన కార్యదర్శి : | కార్యనిర్వహక కార్యదర్శి : |
|---|---|---|
| **యు. సుధాకర్** | **దామచర్ల మధుసూదనరావు** | **డా॥ పి.వి. మల్లేశ్వర్** |
| సెల్ : 94403 87658 | సెల్ : 94913 38772 | సెల్ : 98483 79118 |


2ప్ర.కా./2015 **సమాచారవాహిని** తేది : 22-09-2015

★ **- పదవీవిరమణ వయస్సు 60 సం॥లకుపెంపుదల ఉత్తర్వుల సాధన.**

★ **- 2015 పి.ఆర్.సి. సాధన**

★ **- విభజన త్వరితం - బదిలీలు - ప్రమోషన్లు.**

**ప్రియమైన మిత్రులారా,**

రాష్ట్ర విభజన జరిగిన జూన్ 2, 2014 తర్వాత నూతన ఆంధ్రప్రదేశ్‌లో, ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ కేంద్రకార్యాలయ పోస్టుల విభజన, ఆస్తుల పంపిణీ, రెండు సొసైటీల రిజిస్ట్రేషన్, కేంద్రకార్యలయసిబ్బంది తాత్కాలిక కేటాయింపు జరిగి, మన సొసైటీకి ప్రత్యేకంగా అదనపు బాధ్యతలతో, శ్రీ సి.హెచ్. పుల్లయ్య గారు, కార్యదర్శి గా నవంబరు, 2014 లో నియమించడం మనకుతెలుసు. ఈ నేపధ్యంలో వారు పాఠశాల విద్యాశాఖలో 5, 6 బాధ్యతలతో బాటు మన సంస్థ అదనంగా బాధ్యత కావడం మరియు వివిధ సంస్థల పనివత్తిడి వల్ల సమయం కేటాయించలేక పోతున్నారు. మన సొసైటీకి 'సెక్రటరీ' పోస్టు ఇతర పోస్టులు నేటి వరకు మంజూరు కాకపోవడం, సిబ్బంది విభజన, పాఠశాలలో పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు పోస్టులు మంజూరు, నిరంతర సమగ్రమూల్యాంకనము, ప్రశ్నాపత్రాల తయారీ, సరఫరా, ఉపాధ్యాయుల శిక్షణ, ఆటోమేటిక అడ్వాన్స్‌మెంట్ స్కేళ్ళ మంజూరిలో జాప్యం, 60 సం॥లకు, పదవీవిరమణ, పి.ఆర్.సి. నూతన సర్వీస్ రూల్స్, వంటి అనేక సమస్యలను పట్టించుకొనే వారు అటు "సొసైటీ"లో గాని, ఇటు విద్యాశాఖలో గాని లేకపోవడంతో ఈ సంవత్సర కాలంలో మన సంస్థ పరిపాలన కడు దీనావస్థలో ఉంది. ఇన్ని ఒడిదుడుకుల, సమస్యల జడివానలోనే మనసంఘం నిరంతరం సొసైటీ అధికారులనుండి, ముఖ్యమంత్రి వరకు పలుస్థాయిల్లో వీటి పరిష్కారం కొరకు ప్రయత్నిస్తున్న ఫలితంగానే, రాష్ట్రంలో ఆర్థికలోటు కారణంగా బడ్జట్టు ఇబ్బందులున్న సందర్భంలో కూడా మనకు నెల నెలా జీతాలు రావడం, 60 సం॥ల పదవీవిరమణ ఉత్తర్వులు వంటివి సాధించుకొన్నాం.

**పదవీ విరమణ వయస్సు 60 సం॥లకు పెంపుదల :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సం॥లకు పెంచుతూ జూన్ 30, 2014న ఉఉత్తర్వులు విడుదల చేసింది. మన గురుకుల సంస్థ రాష్ట్ర విభజన చట్టంలో 10వ షెడ్యూలు ఉంటూ, విభజన పూర్తి కానందున ఈ ఉత్తర్వులు మనసంస్థ సిబ్బందికి వర్తించవని ప్రభుత్వం తెలిపింది. మన సంఘం రాష్ట్రప్రభుత్వంలో వివిధ స్థాయిలలో అధికారులను, మంత్రులను, ముఖ్యమంత్రిని కలిసి మన సంస్థ విభజన దాదాపుగా పూర్తియిందని నివేదించి, సుదీర్ఘ పోరాటం జరిపి, ఉపాధ్యాయ యం.యల్.సి.లు, ఇతర సోదర ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల సహకారంతో ఎట్టకేలకు జూన్ 20, 2015న మన సిబ్బందికి 60 సం॥లకు పదవీవిరమణ ఉత్తర్వులు జి.ఓ. 27 సాధించాము. అయితే ఈ ఉత్తర్వులు 02-06-2014 నుండి 31-5-2015 మధ్య పదవీవిరమణ చేసినవారికి వర్తించవనడంతో, వారికి కూడా వర్తించే విధంగా అదనపు ఉత్తర్వులు కొరకు తిరిగి ప్రయత్నించి. జి.ఓ. 54 ను తెచ్చుకొన్నాం. మన సంస్థ మరియు సంఘ చరిత్రలో ఇదొక "చారిత్రకఘట్టం". ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ, ముఖ్యంగా గత సంవత్సరకాలంగా పదవీవిరమణ చేసి, ఈ ఉత్తర్వులతో తిరిగి విధుల్లో చేసిన సిబ్బంది ప్రతి ఒక్కరినీ సంఘం అభినందిస్తోంది. ఈ 60 సం॥ల పదవీవిరమణ ఉత్తర్వులు ఇతర గురుకుల సొసైటీల కంటే ముందుగానే మనం సాధించడం, ఏ ఇతర సంఘమూ పట్టించుకొనకపోయినా మన సంఘం పట్టుదలతో పోరాడి, రాష్ట్రంలో పలు పదవ షేడ్యూలులో ఉన్న సొసైటీలు, కార్పోరేషన్లు అందరి కంటే ముందుగా ఈ విజయం పొందడం సంఘానికి గర్వకారణం.

**పి.ఆర్.సి. - 2015 :-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2015 వేసవిలో నూతన పి.ఆర్.సి.ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించింది కాని సంబంధిత జి.ఓ. లను ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు వత్తిడి చేస్తున్న క్రమంలో ఒక్కటొక్కటిగా ఆలస్యంగా

విడుదల చేస్తున్నది. నేటికీ 10, 12 జి.ఓ. లు వివిధ విషయాలపై విడుదల కావలసిన ఉండటం, రాష్ట్రప్రభుత్వం ఉదాసీన వైఖరిని తెలుపుతున్నది. ఈ నేపథ్యంలోనే మన సంస్థ సిబ్బందికి, ముఖ్యంగా ఉపాధ్యాయులకు గతంలో కోల్పోయిన పారిటిని పునరుద్ధరిస్తూ, 2015- పి.ఆర్.సి.లో జీతం స్కేళ్ళను నిర్ధారించాలని కోరుతూ, ప్రభుత్వానికి సంఘం నివేదించడం జరిగింది. ఆర్థికలోటును, సాకుగా చూపుతూ రాష్ట్ర ప్రభుత్వం కాలాయాపన చేస్తున్న కారణంగా మొదట 'కరస్పాండింగ్ స్కేళ్ళను' తీసికొని, అనంతరం ఉపాధ్యాయులకు పారిటీ స్కేళ్ళను సాధించాలనే ఉద్దేశ్యంతో సంఘం ప్రయత్నించగా, కొద్ది రోజుల్లో మన సంస్థ సిబ్బందికి కరస్పాండింగ్ స్కేళ్ళతో 2015 - పి.ఆర్.సి. ఉత్తర్వులు విడుదల కానుండటం హర్షణీయం. 2010 పి.ఆర్.సి.లో గిరిజన గురుకుల సొసైటీ సిబ్బందికి 1 స్టేజి అదనంగా స్కేళ్ళు నిర్ణయించడం, 2010, 2015 పి.ఆర్.సి.ల్లో వికలాంగుల సంక్షేమ గురుకులాల్లో ఉపాధ్యాయులకు 2-స్టేజీల పెంపుతో స్కేళ్ళను ప్రభుత్వం మంజూరు చేసిననేపథ్యంలో, 2,3 నెలల్లో మన ఉపాధ్యాయులకు పారిటీ స్కేళ్ళను సాధించగలమని సంఘం విశ్వాసంతో ఉంది. పి.ఆర్.సి.ని కూడా ఇతర సొసైటిల కంటే ముందుగానే మనం పొందబోతుడటం సంతోషకరం.

**సిబ్బంది విభజన :-** మన సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో 10-వ షెడ్యూలోని 142 సంస్థలలో ఒకటిగా ఉంది. 2003, 2011లలో మన సిబ్బందికి జోనల్ కేటాయింపులు జరిపినప్పటికీ, ఆ ఉత్తర్వులపై హైకోర్టు స్టే ఉత్తర్వులివ్వడంతో, నేటికీ మన సంస్థలోని సిబ్బంది ప్రతి ఒక్కరూ రాష్ట్రం యూనిట్‌గానే పనిచేస్తున్న విషయం తెలిపిందే. జూన 2, 2014 తర్వాత మన సొసైటీ విభజన క్రమంలో రెండు సొసైటీల రిజిస్ట్రేషన్, విడిగా పి.డి. ఎకౌంట్ల ఏర్పాటు, కేంద్రకార్యాలయ పోస్టుల విభజన, నూతన 'బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఏర్పాటు, నూతన 'బై-లాస్' ఆమోదం, కేంద్రకార్యాలయ సిబ్బందిని తాత్కాలికంగా కేటాయిస్తూ జి.ఓ. 305 విడుదల రెండు సొసైటీలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలచే నూతన సెక్రటరీల నియామకం జరిగినప్పటికీ, 23-జిల్లాలలో గురుకుల విద్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది విభజన నేటికీ జరగలేదు. దీనికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ గురుకులాల్లో పనిచేస్తూ 'తెలంగాణా స్థానికత' కలిగిన వారికి, తెలంగాణాలోని గురుకులాల్లో పనిచేస్తూ 'ఆంధ్రప్రదేశ్ స్థానికత' కలిగిన వారిని ఆమోదం అడిగి సాధ్యమైనంత త్వరగా విభజన పూర్తిచేయాలనే మనసంఘం ప్రతిపాదన, గత నవంబరు నుండి ప్రభుత్వంలో ఉంది 10-వ షెడ్యూలులోని సంస్థల విభజనపై స్పష్టమైన విధివిధానాలు లేకపోవడం, మన సంస్థ కార్యదర్శి గారికి అదనపు బాధ్యతల వల్ల, మన సంస్థకు పూర్తి సమయం కేటాయించలేనందున, మన సంఘం ప్రయత్నిస్తున్నప్పటికీ 'సిబ్బంది' విభజన నేటికీ పూర్తి కాలేదు.

**బదిలీలు - ప్రమోషన్లు :-** మన సంస్థలో ప్రమోషన్లు, బదిలీలు చాలా సంవత్సరాలనుండి రకరకాల కారణాలతో జరగలేదు. చివరిగా 2006లో బదిలీలు, ప్రమోషన్లు కొంతమేరకు జరిగినా జూనియర్ లెక్చరర్, ప్రిన్సిపాల్ ప్రమోషన్లు ఆ సమయంలో కూడా జరగలేదు. ఫలితంగా ఖాళీగా ఉన్న అనేక ప్రిన్సిపాల్, జె.ఎల్., పి.జి.టి. తదితర పోస్టులకు అర్హులైన ఉపాధ్యాయులు నిరాశకు, అసంతృప్తికి లోనవుతున్నారు. వీరు పలు ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తూ, బదిలీలు జరిగితే తాము కొంతమేరకు సౌకర్యాలున్న ప్రాంతాలకు వెళ్ళాలని చాలా కాలంగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయులన్నారు. ఈ సంవత్సరం జూన్‌లో, తెలంగాణా సొసైటీలో బదిలీలు, ప్రమోషన్లు జరపాలని ప్రయత్నించగా, చివరికి సిబ్బంది విభజన పూర్తికాలేదనే కారణంతో తెలంగాణా ప్రభుత్వం ఆప్రతిపాదనను నిరాకరించింది. బదిలీలకై మన కార్యదర్శిని సంప్రదించగా, విద్యాశాఖలో ఉపాధ్యాయుల బదిలీల జి.ఓ. విడుదలైతే ఆ ఉత్తర్వులకనుగుణంగా, గతంలో వలెనే బదిలీల కౌన్సిలింగ్ చేపడతామని హామీ ఇచ్చారు. ఈ విషయమై మన సంస్థ కార్యదర్శి, అన్ని సంఘాలతో సమావేశం ఏర్పాటుచేసి బదిలీలపై ప్రాధమిక చర్చలు జరిపి అనంతరం 2-సార్లు వెబ్ కౌన్సిలింగ్ పై సంఘాలకు అవగాహన సమావేశాలు కూడా ఏర్పాటు చేశారు.

ఈ క్రమంలో ఇటీవల "తెలంగాణా సొసైటీ కార్యదర్శి గారితో చర్చలుజరిపి, తగు విధివిధానాలతో చర్యలు చేపట్టి, సంస్థ సిబ్బంది విభజన త్వరితంగా పూర్తి చేయండి" అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి మన సంస్థ కార్యదర్శికి లేఖ రాశారు. మన సంస్థలో 4, 5 తప్ప అన్ని ప్రిన్స్‌పాల్ పోస్టులు, అనేక పి.జి.టి., జె.ఎల్. పోస్టులు ఖాళాగా ఉన్న విషయం రాష్ట్రప్రభుత్వం గుర్తించిందని, దీనిని సరిచేసి గురుకులాలను గాడిలో పెడతామని మన విద్యాశాఖ కార్యదర్శి, ఈ సందర్భంగా తెలిపారు.

ఈ లేఖ ననుసరించి మన కార్యదర్శి, సమావేశం ఏర్పాటుచేయగా తెలంగాణా ప్రభుత్వం అనుమతి లేనందున తెలంగాణా సొసైటీ కార్యదర్శి మరియు సంఘాలు హాజరు కాలేదు. అనంతరం మన సొసైటీలోని ఇతర సంఘాలు తెలంగాణా సొసైటీలోని అన్ని సంఘాలతో మన సంఘం సంప్రదింపులు జరిపింది. సిబ్బంది విభజన పూర్తికానిచో బదిలీలు, ప్రమోషన్లు లేక ఇకముందుకూడా మనం ఇబ్బంది పడతామని అన్ని సంఘాలు గుర్తించి, సిబ్బంది విభజనను సాధ్యమైనంత త్వరగా పూర్తిఅయ్యే విధంగా వివిధ ప్రతిపాదనలతో రెండు సొసైటీలలోని అన్ని సంఘాలు, సంయుక్తంగా ఒక లేఖను రెండు రాష్ట్రప్రభుత్వాలకు సమర్పించడం

జరిగింది. ఈ విషయమై అన్ని మార్గాల ద్వారా అనగా దశల వారీ సమ్మెనోటీసు, సోదర ఉపాధ్యాయ సంఘాలు, రాష్ట్ర జె.ఎ.సి., ఉపాధ్యాయ యం.యల్.సి.లు, మంత్రుల ద్వారా ఇరు రాష్ట్రప్రభుత్వాలపై వత్తిడి తెచ్చి, సిబ్బంది విభజనను త్వరగా పూర్తి చేయించి, చిరకాలంగా ఎదురు చూస్తున్న బదిలీలు, అన్ని కేడర్లలో ప్రమోషన్లు జరపాలని సంఘం కృతనిశ్చయంతో ఉంది.

**బి.సి. గురుకుల సంస్థ :-** బి.సి. గురుకుల సొసైటీలో గత మూడు సంవత్సరాలుగా పరిపాలన అస్తవ్యస్తంగా ఉంది. నెల, నెలా జీతాలు లేవు, విద్యావిషయాలకు సబంధించి ఉపాధ్యాయులకు మార్గదర్శనం లేదు, ఇష్టాను సారంగా డెప్యుటేషన్‌లు, విద్యార్థుల అడ్మిషన్లలో లోపభూయిష్ట విధానం, మూడు సంవత్సరాలుగా సర్వీసు రూల్స్ లేవు, రెండు రాష్ట్రాల సొసైటీలకు ఒకే సెక్రటరీ వంటి అనేక సమస్యలతో బి.సి. గురుకుల పాఠశాలలు అత్యంత అధ్వాన్న స్థితికి చేరుకున్నాయి. ఈ స్థితిని నివారిచడానికి సంఘం ప్రభుత్వం స్థాయిలో తీవ్రంగా ప్రయత్నించిన ఫలితంగా ఒక్కొక్కటీ గాడిన పడుతున్నాయి. గత రెండు నెలలుగా జీతాలు సక్రమంగా 1వ తారీఖునే అందుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు విడిగా నూతన కార్యదర్శి నియమితులయ్యారు. సర్వీసు రూల్స్ త్వరలో విడుదల కానున్నాయి. విద్యా సంబంధ విషయాల్లో కార్యదర్శి గారికి, సంఘం సమగ్రంగా వివిధ లోపాలను నివేదించిన మీదట వాటిని సరిచేయడానికి కార్యదర్శి గారు ప్రయత్నాలు ప్రారంభించారు. బి.సి. గురుకుల సంస్థ ఇటీవలే ఏర్పడినది కావున రెండు రాష్ట్రాల సొసైటీలుగా, విభజన సులభమే అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ గురుకుల సిబ్బంది తుది విభజన పూర్తయిన అనంతరం, ఆంధ్రప్రదేశ్ కు కేటాయించబడిన సిబ్బంది నుండి 'ఆప్షన్లు' ద్వారా బి.సి. గురుకుల సంస్థకు సిబ్బంది కేటాయింపు జరుగుతుంది. బి.సి. గురుకులాల్లో పలు జిల్లాల్లో నూతన జూనియర్ కళాశాలలు, బి.సి. హాస్టళ్ళను సమీకరించి గురుకులాలుగా మార్చుట తదితర ప్రతిపాదనలు రాష్ట్రప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

**ఇతర సమస్యలు : –**

**మన సంస్థలో క్రింద తెలిపిన సమస్యలను వివిధ స్థాయిలలో పరిష్కరించకొనవలసి ఉంది.**

(1) **సర్వీస్ రూల్స్ :** ఆంధ్రప్రదేశ్ గురుకులసంస్థలో 'నూతన సర్వీస్ రూల్స్' ఛైర్మన్ (విద్యాశాఖామంత్రి) గారి ఆమోదం పొందవలసి ఉంది. త్వరలో వీటిని ఆమోదింపజేయుట ద్వారా దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలువురు ఉపాధ్యాయుల 12/18/24 సం॥ల స్కేళ్ళ మంజూరితోపాటుగా, వారు ప్రమోషన్లకు కూడా అర్హులవుతారు.

(2) **అలవెన్సుల పెంపుదల :** గత 10 సం॥ల నుండి ఎ.టి.పి., డిప్యూటీ వార్డెన్, యోగా, పి.డి / పి.ఇ.టి. అలవెన్సుల పెంచబడలేదు. వీటి పెంపుదల ఉత్తర్వులు త్వరలో విడుదల చేయించడానికి సంఘం ప్రయత్నిస్తున్నది.

(3) **అదనపు పోస్టులు :** జనరల్ / బి.సి. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగినప్పటికీ, వాటికి అనుగుణంగా అదనపు సిబ్బంది పోస్టులు మంజూరు కావలసిన ఉంది. ఈ అదనపు పోస్టులలో వివిధ సబ్జెక్ట్ ఉపాధ్యాయులు, అదనపు పి.డి., స్టాఫ్‌నర్సు పోస్టులతోబాటుగా సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థలో వలె ప్రత్యేకంగా మెస్ బాధ్యత కొరకు టీచర్లకు బదులుగా 'వార్డెన్' పోస్టు, బాలిక పాఠశాలల్లో రాత్రిపూట విద్యార్థునుల సంరక్షణ కొరకు టీచర్లకు బదులుగా 'సంరక్షకురాలు' పోస్టును, ప్రతి పాఠశాలకు 'లైబ్రేరియన్' పోస్టును మంజూరు చేయాలని కార్యదర్శి గారి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసియున్నాము.

(4) కాంట్రాక్టు ఉపాధ్యాయుల రెగ్యులరైజేషన్ ప్రభుత్వం వద్ద తుది దశలో పెండింగ్‌లో ఉంది. రెగ్యులర్ ఉపాధ్యాయులకు పి.ఆర్.సి. వచ్చిన తర్వాత కాంట్రాక్టు ఉపాధ్యాయుల జీతాలు పెంచబడతాయి. దీనికై కాంట్రాక్టు/ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 2015 పి.ఆర్.సి.లో సంబంధిత పోస్టు స్కేలులో కనీన బేసిక్–పే ఇవ్వాలనే ప్రభుత్వ ఉత్తర్వులు రావలసి ఉంది. కాంట్రాక్టు ఉపాధ్యాయుల పిల్లలకు మన పాఠశాలలో ప్రవేశం కల్పించడం సంఘ చొరవతోనే సాధ్యమైంది. కాంట్రాక్టు సిబ్బందికి సెలవులను పెంచడానికి ప్రయత్నం జరుగుతున్నది.

(5) **గెస్టు టీచర్ల జీతం :** మన విద్యాలయాల్లో గెస్టు ఉపాధ్యాయుల జీతాలు ప్రస్తుతంగా గరిష్టంగా రూ. 7,500/– లు మాత్రమే ఉన్నాయి. వీరికంటె కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్‌లో చేస్తున్న 4వ తరగతి ఉద్యోగులు ఎక్కువ జీతం పొందుతున్నారు. కావున వీరికి కనీసం రూ. 15,000/– లు నెలవారీ వేతనంగా పెంచాలని ప్రాతినిధ్యం చేసియున్నాము.

(6) **సిబ్బంది క్వార్టర్స్ :** చాలా గురుకుల పాఠశాలల్లో సిబ్బంది గృహాలు, శిధిలావస్థలో ఉన్నప్పటికీ 'అద్దె స్థిరీకరణ' జరగనందున వారి ఇంటి అద్దె భత్యం మొత్తం జీతం నుండి తీసికొనుట జరుగుతోంది. ఈ గృహాల అద్దెస్థిరీకరణ కొరకు సంఘం ప్రయత్నిస్తున్నది. అన్ని విద్యాలయాల్ల నూతనంగా రెండు బెడ్‌రూమ్‌లతో క్వార్టర్స్ నిర్మాంచాలని ప్రభుత్వాన్ని కోరియున్నాము.

(7) **ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్ళ మంజూరి :** ఉపాధ్యాయుల్లో కొంత మందిని 6/12/18/24 సం॥ల మంజూరీలో ఎదురవుతున్న పలుసమస్యలు పరిష్కరించవలసి ఉంది.

(8) **ఎకడమిక్ బోర్డు :** విద్యా రంగంలో ఇటీవల కాలంలో చోటు చేసుకున్న పలు సంస్కరణలకు అనుగుణంగా మన సంస్థలో విద్యావిషయాలలో మార్పులు, చేర్పుల పరిశీలన, ఉపాధ్యాయులకు శిక్షణ మార్గదర్శనం, ప్రశ్నాపత్రాల తయారీ, ఇంటర్ విద్యార్థులకు ఎమ్‌సెట్ మరియు ఐఐటి, జాతీయ మెడికల్ ప్రవేశ పరీక్షలకు సన్నద్ధం చెయ్యడానికి ప్రణాళికలు సిద్ధం చేయుట వంటి కార్యక్రమాలను మన సంస్థలో సమర్ధవంతంగా నిర్వహించడానికి 'ఎకడమిక్ బోర్డు'ను ఏర్పాటు చేయాలని సంఘం కోరుతున్నది.

(9) **హెల్త్ కార్డులు :** సంస్థలో సిబ్బంది విభజన అనంతరం గురుకుల సంస్థ సిబ్బంది అందరికీ హెల్త్‌కార్డులు ఇవ్వబడతాయి. హెల్త్‌కార్డులు ఇచ్చేవరకు 'మెడికల్ రిఇంబర్స్‌మెంట్' సౌకర్యం కొనసాగించబడును.

(10) సర్వశిక్షాఅభియాన్ ద్వారా ఒక్కొకరికి రూ. 6,000/- చొప్పన ఉన్నత పాఠశాలలకు మంజూరైన పోస్టులు (1) ఆర్ట్ (2) సామాజిక ఉత్పాదక పని (3) ఆరోగ్య-వ్యాయామ విద్యా టీచర్లను మన పాఠశాలల్లో కూడా తీసుకోవాలి.

(11) ఇంగ్లీష్‌లో కమ్యూనికేషన్ నైపుణ్యాల పెంపుదల కొరకు ప్రత్యేక టీచర్, విద్యార్థులకు కంప్యూటర్ నైపుణ్యాన్ని పెంచుట , పాఠశాలలోని కంప్యూటర్ల నిర్వహణ కొరకు 'కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్' పోస్టులు మంజూరు చేయాలి.

(12) గురుకులాల్లో విద్యార్థులకు సరిపడా డార్మెటరీలు, బాత్‌రూమ్‌లు, మంచినీరు, ఇతర అవసరాలకు నీటిసరఫరా, ప్రయోగశాలలు, గ్రంధాలయాలు, సిబ్బందికి క్వార్టర్లు, విద్యార్థులకు తరగతి బల్లలు, మంచాలు వంటి సౌకర్యాలు సమకూరిస్తేనే విద్యాలయాలు ఉజ్వలంగా వెలుగొందుతాయి.

(13) అడ్‌హాక్ టీచర్లకు 2015-పి.ఆర్.సి. సాధన మరియు వారి సర్వీసు క్రమబద్ధీకరణ కొరకు సంఘం ప్రయత్నిస్తున్నది.


**సంఘ నిర్మాణం :-** ప్రస్తుతం మన ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న అనేక సమస్యల నేపథ్యంలో సంఘనాయకులు వ్యక్తిగత వ్యయప్రయాసలకు, ఆర్థిక సమస్యలకు వెరవకుండా నిరంతరం హైదరాబాద్‌లో వివిధ స్థాయిలలో ప్రయత్నిస్తున్నారు. దీనికొరకు సంఘ సంవత్సర సభ్యత్వాన్ని అనివార్యంగా రూ. 500/- పెంచడం జరిగింది. రాష్ట్ర విభజన ఫలితంగా త్వరలో కేంద్ర కార్యాలయం విజయవాడకు తరలిస్తే, మన సంఘం కార్యాలయం కూడా ఇక్కడే ఏర్పాటు చేసికోవాలి. దీని కొరకు చాలా ఎక్కువ డబ్బుకావాలి.

సెప్టెంబరు, అక్టోబరులో సంఘ నాయకుల పలు పాఠశాలలను సందర్శించాలని, డిసెంబరులోపు కనీసం 3 చోట్ల విద్యా సదస్సులు నిర్వహించాలని సంఘం సంకల్పించింది. మన సంఘ వెబ్‌సైట్ www.apreita.org ని అభివృద్ధి పరచి సమాచారాన్ని ఎప్పటి కప్పుడు వేగంగా సభ్యులకు అందుబాలులో ఉంచాలని నిశ్చయించింది. రాష్ట్ర, జిల్లా యూనిట్‌నాయకులు సభ్యుల సమస్యలను సేకరించి, పరిష్కారం కొరకు ప్రధాన బాధ్యులకు పంపాలని, అన్ని యూనిట్ల నుండి త్వరలో సభ్యత్వం తోబాటుగా 'సంఘ అభివృద్ధినిధి'కి ఇతోధికంగా విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి. డిసెంబరులోగా సంఘ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.

సంఘం మనకోసం చేపట్టే వివిధ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ అన్ని విధాలా సంఘానికి మద్దతునిచ్చి మన సమస్యల పరిష్కారంలో 'సంఘానికి గతంలో కంటే మరింత చైతన్యంతో సహకరించాలని కోరుచున్నాము.

ఉద్యమాభినందనలతో.....

మీ మిత్రుడు



**(దామచర్ల మధుసూధనరావు)**

ప్రధాన కార్యదర్శి

**PRINTED MATTER / BOOK-POST**

To

**The Unit President / Secretary**

**AP Residencial / MJP APBCW Residencial School**

Dist.,

PIN

From :

D. Madhusudhana Rao

General Secy., APREITA

A.P.R. School,

Tadikonda - 522 236

Guntur Dt. A.P.